# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శనివారం 21 సెప్టెంబర్ 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 72

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

## నెయ్యిలో కల్తీ ఉన్నట్లు గుర్తించాం

# హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ

## ఉండేలా నిబంధనలు



**169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది**

**రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయం**

**మూడు వర్సిటీలకు పేర్లు మారుస్తూ నిర్ణయం**

**తెలంగాణ కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు**

హైదరాబాద్:హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలిస్తూ తెలంగాణ కేబినేట్ నిర్ణయించింది. హైడ్రాకు అవసరమైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై కేటాయించనున్నారు. 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కేటాయింపు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరిగింది. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు.చెరువులు, కుంటలతో పాటు ప్రభుత్వ స్థలాలను అడ్డగోలుగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా హైడ్రాకు అధికారాలు ఇవ్వనుంది. ఇంకోవైపు ఎన్నికల హామీ మేరకు రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇచ్చే అంశంపై కూడా మంత్రివర్గం చర్చించింది. ఈ ఏడాది నుంచే సన్న వడ్లపై బోనస్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. దీంతోపాటు మూడు యూనివర్సిటీల పేర్లు మార్చుతూ ప్రభుత్వం నిర్ణించింది. కోఠీ మహిళా యూనివర్సిటీ పేరును చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డి విశ్వవిద్యాలయం, టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్‌లూమ్స్ యూనివర్సిటీకి కొండ లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీగా మార్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్ లోపల 27 అర్బన్, లోకల్ బాడీలు ఉన్నాయి. 51 గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్‌లో విలీనం చేయాలన్న నిర్ణయానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆర్అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వరయంలో 12 మందితో కమిటీ ఏర్పాటు కానుంది. కమిటీ కన్వీనర్‌గా ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉంటారు. పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్ ఎస్‌పీఎల్‌కు కూడా వర్తించనుంది. మనోహరాబాద్‌లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. 8 వైద్య కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం చేయనున్నారు.



## కాళేశ్వరంపై ప్రభుత్వం కట్టుకథలు

**నిండుకుండలా మల్లన్న సాగర్: హరీష్ రావు**

హైదరాబాద్:కాళేశ్వరం డిజైనింగ్ సరిగా లేదని, అందుకే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై బీఆర్ఎస్ పార్టీనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి మండిపడ్డారు. నిండుకుండలా ఉన్న మల్లన్న సాగర్‌ను చూస్తుంటే తనకు కడుపు నిండిన అనుభూతి కలుగుతున్నదని ఆయన అన్నారు. మల్లన్న సాగర్ నిండుగా ఒక సముద్రంలా కనబడుతున్నదని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. కాళేశ్వరం కొట్టుకపోయిందని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకపోతే మల్లన్న సాగర్‌లోకి 21 టీఎంసీల నీళ్లు ఎట్ల వచ్చినయని ఆయన ప్రశ్నించారు. కాగా మల్లన్నసాగర్ జలాశయాన్ని పార్టీ కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. అయితే అక్కడికి వెళ్లిన మాజీ మంత్రి హరీశ్‌రావును, ఇతర బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు.



## ఓటుకు నోటు కేసు... బదిలీ కుదరదు

**ఊహాజనిత అంశాలతో పిటిషన్ దాఖలు**

**కేసు వివరాలను రేవంత్‌కు రిపోర్ట్ చేయొద్దు**

**ఎసిబికి ఆదేశాలు ఇచ్చిన సుప్రీం ధర్మాసనం**

2లో..



2లో..

## కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం

**తెలంగాణలో రుణమాఫీ చేయలేక పోతోంది**

**కర్నాటకలో వినాయకుడిని జీపెక్కించారు**

**టుక్డే..టుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోంది**

**మహారాష్ట్ర వార్ధాలో మోడీ ఘాటు విమర్శలు**

## సింగరేణి కార్మికులకు దసరా బోనస్

**రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటించిన ప్రభుత్వం**

**ఒక్కొక్కరికి లక్షా 90వేల బోనస్ ప్రకటన**

**ఒప్పంద కార్మికులకు 5వేల చొప్పున బోనస్**

**వివరాలు వెల్లడించిన డిప్యూటి సిఎం భట్టి**



2లో..

## జానీ మాస్టర్‌కు 14 రోజుల రిమాండ్



2లో..

**అత్యాచారం అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్ట్**

**కోర్టు ఆదేశాలతో చంచల్‌గూడ జైలుకు తరలింపు**

## సొంతభూముల చుట్టూ ట్రిపుల్ ఆర్



**హైదరాబాద్:** రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం అలైన్ మెంట్ మార్పుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ దందాలకు తెరతీస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. రైతుల నుంచి అక్రమంగా భూములు లాక్కుంటూ అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దీనిపై సీబీఐ విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి పలు కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రీజినల్ రింగ్ రోడ్ దక్షిణభాగం అలైన్ మెంట్ మార్పుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూదందాలకు తెరలేపుతోంది. కేంద్ర నిధులతో చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కేసీఆర్ ఒప్పించారు. ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగం అలైన్ మెంట్ ఆమోదం పొందింది. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేదు. దక్షిణ భాగం అలైన్ మెంట్ కూడా గతంలోనే ఖరారు చేశారు. ఆమోదముద్ర పొందాల్సి ఉంది. స్వలాభం ఉందా లేదా అని కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది నెలల్లో చూసుకొంది. స్వలాభం కోసం రీజినల్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ మారుస్తూ పేదల భూముల్లో నుంచి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.

# కౌలు రైతులను నిండా ముంచారు

**వారికి ఇచ్చిన హామీలపై మాట తప్పారు**

**బిఆర్ఎస్ నేత కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్:** రైతులకు, కౌలురైతులకు ఇద్దరికీ రైతుభరోసా ఇస్తామంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఒట్టిదేనని తేలిపోయిందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇద్దరికీ ఇవ్వడం కుదరదని, ఎవరో ఒకరికి మాత్రమే రైతుభరోసా ఇస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుండబద్దలు కొట్టిన విషయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటకా బోడి మల్లన్న అన్నటుంది కాంగ్రెస్ పాలనా అని తీవ్రంగా విమర్శించారు. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తున్నారు ఇప్పుడు. రైతు భరోసా, రుణమాఫీ పై ఎన్నికల వేల బీరాలు పలికి ముఖ్యమంత్రి ఇప్పుడు నేల చూపులు చూస్తున్నాడని ధ్వజమెత్తారు కేటీఆర్. ఊజాగా రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతన్నలను అయోమయానికి గురిచేస్తున్నాయి. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని కుండా బద్దలు కొట్టాడు. కౌలు రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మొన్న రుణమాఫీ పేరిట మోసం చేశారు. నిన్న వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు. నేడు కౌలు రైతుకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేస్తారా..? అంటూ కాంగ్రెస్ సర్కార్‌ను కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిందేంటి..? చేస్తున్నదేంటి..? 420 హామీల్లో ఒక్కో వాగ్దానాన్ని సీఎం పాతరేస్తున్నారు..? చేతకానప్పుడు హామీలు ఇవ్వడమెందుకు..? అధికారంలోకి రాగానే మాటతప్పడమెందుకు..? ఇది ముమ్మాటికీ మోసం.. నయవంచన.. తెలంగాణ రైతులు దేన్నైనా క్షమిస్తారు కానీ?నమ్మించి ద్రోహం చేస్తే ఎట్టిపరిస్థితుల్లో క్షమించరు. గద్దెనెక్కాక గొంతు కోసిన వారిని అస్సలు వదిలిపెట్టరు. ఈ వెన్నుపోటుకు ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.



# కల్తీ నెయ్యి అంటూ బాబు కట్టుకథలు

అమరావతి:తిరుమల ప్రసాదంలో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పందించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఖండించారు. ఒక సీఎం ఇలా అబద్దాలు ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా? అని నిలదీశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన జగన్.. తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ జరిగినట్లు వంద రోజుల తరువాత ఎందుకు బయటకొచ్చిందని ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనే కల్తీ జరిగినట్టు తేలిందన్నారు. దశాబ్దాలుగా లడ్డూ తయారీ విధానంలో ఒకే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.

100 రోజుల పాలనలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేకపోయారని.. వారి వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి కొత్త వివాదాన్ని తెరమీదకు తీసుకువచ్చారని జగన్ ఆరోపించారు. లడ్డూ తయారీకి వాడే నెయ్యి కల్తీ అయ్యిందంటూ చంద్రబాబు చేసిన ఆరోపణలు కట్టుకథ అని అన్నారు. చంద్రబాబు హయాంలోనూ క్వాల్టి÷ అవ్వని నెయ్యిని రిజెక్ట్ చేశారని జగన్ గుర్తు చేశారు. నెయ్యిలో జంతు కొవ్వు కలిపారని చెప్పడం న్యాయమేనా? అని ప్రశ్నించారు.



శాంపిల్ క్వాలిటీపై అని రిపోర్ట్ వచ్చిన తరువాతే నెయ్యి ట్యాంకర్‌ను తిరుమలకు పంపిస్తారని జగన్ వివరించారు. ప్రతి విషయంలోనూ డైవర్షన్ పాలిటిక్స్ కనిపిస్తున్నాయని కూటమి ప్రభుత్వం తీరుపై జగన్ విమర్శలు గుప్పించారు. ఆటవిక పాలనపై ఢిల్లీ వెళ్లి ధర్నా చేస్తే మదనపల్లి ఫైల్స్ దగ్ధం పేరుతో డైవర్షన్ చేశారని.. స్కాముల్లో కనీసం అరెస్ట్ చేశారంటూ ఐపీఎస్, ఐఏఎస్‌లను వేధిస్తున్నారని జగన్ ఆరోపించారు. ముంబై నుంచి హీరోయిన్‌ను తీసుకొచ్చి మరో డైవర్షన్‌కు తెర తీశారని జగన్ ఆరోపించారు. భగవంతుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడం ఏంటని అన్నారు జగన్. లడ్డూ తయారీ చేసే నెయ్యిలో జంతువుల కొవ్వు అనేది కట్టుకథ అని అన్నారు. ఇంతటి నీచమైన పనిని ఎవరైనా చేస్తారా? అని ప్రశ్నించారు. ఒక ముఖ్యమంత్రి ఇలా వచ్చి అబద్దాలు చెప్పడం ఏంటన్నారు. ప్రతి 6 నెలలకు ఓసారి నెయ్యి సరఫరా కోసం టెండర్లు పిలుస్తారని.. నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్షను ఎవరూ మార్చలేదన్నారు. దశాబ్దాలుగా జరుగుతున్న పద్దతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోందని జగన్ స్పష్టం చేశారు. ఏళ్లుగా కొనసాగుతున్నట్లుగానే.. ఒకే విధానంలో లడ్డూ తయారీ సామాగ్రి కొనుగోలు ప్రక్రియ జరుగుతుందన్నారు జగన్. నెయ్యి తెచ్చే ప్రతి ట్యాంకర్ గుర్తింపు సర్టిఫికెట్ తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. ప్రతి ట్యాంకు శాంపిల్స్‌ను మూడుసార్లు టెస్ట్ చేస్తారని.. మూడు టెస్టుల పాసైతేనే ఆ సామాగ్రిని టీటీడీ అనుమతిస్తుందని జగన్ చెప్పారు. చంద్రబాబు జరగనిది జరిగినట్లు అబద్దాలు చెబుతున్నారని జగన్ విమర్శించారు. జులై 12న శాంపిల్స్ తీసుకున్నారని.. అప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడే ఉన్నారు కదా? అని జగన్ ప్రశ్నించారు. జులై 17న ఎన్‌డీడీబీ నెయ్యి శాంపిల్స్ పంపించారని..ఎన్‌డీడీబీ ఆ రిపోర్ట్‌ను జులై 23న అందజేసిందన్నారు. మరి జులై 23న రిపోర్ట్ వస్తే ఇప్పుడు చంద్రబాబు మాట్లాడడం ఏంటని జగన్ అన్నారు.

# నెయ్యిలో కల్తీ ఉన్నట్లు గుర్తించాం



తిరుమల: తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూలో కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోన్న వేళ తితిదే ఈవో శ్యామలరావు స్పందించారు. శ్రీవారి లడ్డూ నాణ్యతపై కొంత కాలంగా ఫిర్యాదులు వస్తున్నాయి. నాణ్యతపై పోటు సిబ్బందితో మాట్లాడాను. వారు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. లడ్డూ నాణ్యతగా ఉండాలంటే.. నెయ్యి నాణ్యంగా ఉండాలని చెప్పారు. నెయ్యి నాసిరకంగా ఉందని గుత్తేదారుకు చెప్పాం. నెయ్యిలో నాణ్యతా లోపాన్ని నేను కూడా గమనించాను. నెయ్యి నాణ్యత నిర్ధారణ తితిదేకు సొంత ప్రయోగశాల లేదు. నెయ్యి నాణ్యతపై అధికారులు గతంలో పరీక్షలు చేయలేదు. నాణ్యత నిర్ధరణ కోసం బయట ల్యాబ్‌పై ఆధారపడాల్సిన పరిస్థితి. రూ.411కే కిలో నెయ్యి సరఫరా చేశారు. నాణ్యమైన నెయ్యిని అంత తక్కువ ధరకు సరఫరా చేయలేరు. మేం హెచ్చరించిన తర్వాత గుత్తేదారులు నాణ్యత పెంచారు అని ఈవో తెలిపారు. నాలుగు ట్యాంకర్లలో నెయ్యిని జులై 6న.. 10 ప్రయోగశాలలకు పంపాం. నెయ్యి నాణ్యత నిర్ధరణ కోసం ఎన్‌డీడీబీ ల్యాబ్‌కు పంపాం. ఎన్‌డీడీబీ చాలా ప్రముఖమైనది గుజరాత్‌లోని ఆనంద్‌లో ఉంది. ల్యాబ్ పరీక్షల్లో నెయ్యి నాణ్యత లేదని, భారీగా కల్తీ జరిగినట్లు నివేదికలు వచ్చాయి. వారంలో ల్యాబ్ నివేదికలు రెండు విభాగాలుగా ఇచ్చారు. నెయ్యి నాణ్యత 100 పాయింట్లకు బదులు 20 పాయింట్లే ఉంది. జంతువుల కొవ్వు నెయ్యిలో కలిసినట్లు ఎన్‌డీడీబీ తేల్చింది. తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగింది. నెయ్యి కల్తీ అయ్యిందని తేలిన వెంటనే చర్యలకు ఉపక్రమించాం. ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కమిటీ వేశాం. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. నెయ్యి కల్తీ పరీక్ష కోసం బయటకు పంపడం తితిదే చరిత్రలో ఇదే తొలిసారని ఈవో శ్యామలరావు చెప్పారు.

# లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగం

## సుప్రీం సుమోటోగా విచారించాలి

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్

న్యూఢిల్లీ: గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూకు వాడే నెయ్యిలో జంతువుల నూనె వాడారంటూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారంరేపుతున్నాయి. దీనికి సంబంధించిన ల్యాబ్ రిపోర్ట్‌ను కూడా టీడీపీ వర్గాలు మీడియాకు రిలీజ్ చేశాయి. ఈ నేపథ్యంలో తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు సుమోటాగా విచారణ చేపట్టాలని సీపీఐ సీనియర్ నేత నారాయణ కోరారు. విచారణలో నిజానిజాలను నిగ్గుతేల్చాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమాలు నిజమే
అన్నారు. అసలు, ఊరూపేరు లేని కంపెనీలకు తిరుమలకు సంబంధించి నెయ్యి టెండర్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... టీటీడీ లడ్డు ప్రసాదం కల్తీ అనేది అంతర్జాతీయంగా చర్చ జరుగుతోందన్నారు. ధర్మారెడ్డి అనే వాడు చాలా దుర్మార్గుడని వ్యాఖ్యలు చేశారు. ధర్మారెడ్డి ఐడీఎస్ అధికారి అయినప్పటికీ వైసీపీకి అనుకూలంగా పని చేశారని ఆరోపించారు. ఆయన టీటీడీ ఈవో అయినా కూడా.. వైసీపీ నేతగా వ్యవహరించారన్నారు. తిరుమల లడ్డూ వ్యవహారం కోట్లాదదిమంది భక్తుల సమస్య అని చెప్పుకొచ్చారు. లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు విచారణ చేయాలని.. కల్తీ నిజమా కాదో తేల్చాలన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా గత ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో వీలైనంత త్వరగా విచారణ జరపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లక్షల మంది రోజు టీటీడీకి వచ్చి లడ్డూ కొనుగోలు చేస్తారని అన్నారు. లడ్డూ తయారీకి వాడే నెయ్యి పబ్లిక్ సెక్టర్‌లో ఉన్న డైరీకి ఇవ్వాలని.. ఊరు, పేర్లు లేని కంపెనీలకు ఇవ్వొద్దని సీపీఐ నేత నారాయణ పేర్కొన్నారు.

# అల్ఫా సంస్థకు ఎందుకు కంట్రాక్ట్ ఇచ్చారు

**అమరావతి:** గత ప్రభుత్వంలో ఆలయాల్లో అపచార కార్యక్రమాలు జరిగాయని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు వ్యాఖ్యలు చేశారు. ఈవో ధర్మారెడ్డి పాలనలోనే కల్తీ నెయ్యి తిరుపతి ప్రసాదం తయారీలో వాడారన్నారు. ఆయన కల్తీ నెయ్యి ట్యాంకర్లను వెనక్కి పంపించానని చెప్పారని.. మరి ఆ సంస్థలను ఎందుకు బ్లాక్ లిస్ట్ లో పెట్టలేదని ప్రశ్నించారు. ప్రసాదం తయారీలో జరుగుతున్న తప్పుడు విధానాల వెనుక అంతర్జాతీయ క్రైస్తవుల హస్తం ఉందన్న అనుమానం కలుగుతోందన్నారు. ఆల్ఫా అనే సంస్థకు ఎందుకు కాంట్రాక్టు ఇచ్చారు... ఎంతకు ఇచ్చారు.. వంటి విషయాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. జగన్ ఇప్పటి వరకూ ధర్మపత్నితో కలిసి స్వామి వారిని దర్శించుకోలేదన్నారు. హిందువుల మనోభావాలతో ఎవరూ ఆడుకోవద్దని హెచ్చరించారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శక పాలన జరుగుతుందన్నారు. జగన్ వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. ఏపీని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతామని బీజేపీ నేత నాగోతు రమేష్ స్పష్టం చేశారు.

# సింగరేణి కార్మికులకు దసరా బోనస్

హైదరాబాద్:సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది.

దసరా పండుగకు ముందుగానే సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే లాభాల్లో వాటా కూడా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సింగరేణిది కీలక పాత్ర అని.. లాభాల్లో వాటాను దసరా ముందు కార్మికులకు అందిస్తున్నామన్నారు. కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1.90 లక్షల చొప్పున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోనస్ ప్రకటించారు. దసరా ముందు లాభాల్లో వాటా పంచి కార్మికుల కుటుంబాల్లో ఆనందం చూడాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇందుకోసం రూ.796 కోట్లు కేటాయించామన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిపాదన మేరకు సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించారు. సింగరేణి కార్మికులకు బోనస్ ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చింది. దాంతో సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటిస్తున్నాం. దసరా కంటే ముందుగానే సింగరేణిలో లాభాల వాటా పంచడం ద్వారా కార్మికుల కుటుంబాల్లో ఆనందాన్ని చూడాలనుకున్నాం అని అన్నారు. 2023–24 ఏడాదిలో సింగరేణికి రూ.4,701 కోట్లు లాభం వచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇందులో సింగరేణి కార్మికులకు రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటిస్తున్నట్టు చెప్పారు. సగటున ఒక్కో కార్మికుడికి రూ.1.90లక్షలు బోనస్ వస్తుందన్నారు. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. ఒప్పంద ఉద్యోగులకు కూడా ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు. సింగరేణి లాభాల్లో 33 శాతం బోనస్‌గా ప్రకటించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది కంటే రూ.20వేలు అదనంగా బోనస్ ప్రకటించామని, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒప్పంద ఉద్యోగులకూ బోనస్ ఇస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటాను దసరా బోనస్ గా ప్రకటించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రూ.4,701 కోట్ల రూపాయల్లో రూ.796 కోట్లను సింగరేణి కార్మికులకు పంచుతున్నాం. ఒక్కొక్క సింగరేణి కార్మికుడికి 1 లక్షా 90వేలు బోనస్ ఇస్తున్నాం. కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.6 వేలు ఇస్తాం. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వడం ఇదే మొదటి సారి. గత ఏడాది కంటే 20 వేలు అధికంగా బోనస్ ఇచ్చాం. సింగరేణి లాభాల్లో 33 శాతం వాటాను కార్మికులకు బోనస్ గా అందిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు సైతం తమ వంతు పాత్ర పోషించారని వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులు ప్రభుత్వానికి తలమానికమని, సింగరేణి ఉత్పత్తిని పెంచుతూ ఇతర రాష్ట్రాలకు కూడా బొగ్గు ఎగుమతి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సింగరేణిని విస్తరిస్తూ కొంత పెట్టుబడి పెట్టే నిర్ణయాన్ని కూడా తీసుకున్నామన్నారు. సింగరేణిలో 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని.. తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా బోనస్ ఇస్తున్నామన్నారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేలు బోనస్ అందిస్తామన్నారు. లాభాలు కార్మికులకు పంచుతున్నామన్నారు.ఇదిలావుంటే రద బాధితులను ఆదుకునేందుకు సింగరేణి ఉద్యోగులు పెద్ద మనసుతో ముందుకొచ్చారు. సింగరేణి కార్మికులు తమ ఒకరోజు వేతనం రూ.10.25 కోట్లను తెలంగాణ సీఎ సహాయనిధికి విరాళంగా ఇచ్చారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి చెక్కును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సింగరేణి కాలరీస్ వర్కర్క్ యూనియన్ అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్, సింగరేణి సీఎండీ బలరాం, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌లు సెప్టెంబర్ 19న కలిసి అందజేశారు. దాంతోపాటు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సైతం రూ.2.50 లక్షలను వరద బాధితుల కోసం విరాళం అందించారని తెలిసిందే.

# సొంత మనుషులకు అమృత్ టెండర్లు

## నిజాలు నిగ్గు తేల్చాలన్న కెటిఆర్

## కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రికి లేఖ

**హైదరాబాద్:** అమృత్ టెండర్ల అంశంలో అవినీతి జరిగిందంటూ ఆరోపిస్తూ కేంద్రానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు మనోహల్‌లాల్ కట్టర్,. టోచన్ సాహూలకు కేటీఆర్ లేఖ రాశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత బావమరిది సృజన్‌రెడ్డికి, తమ్ముడి కంపెనీలకు అర్హతలు లేకున్నా కాంట్రాక్టులు కట్టబెట్టారని కేటీఆర్ లేఖలో ప్రస్తావించారు. వందల కోట్ల రూపాయల కాంట్రాక్టులను అప్పనంగా దక్కించుకున్న సీఎం కుటుంబీకుల వ్యవహారంపైన నిజాలు నిగ్గు తేల్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గత తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో జరిగిన టెండర్ల తాలూకా సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తొక్కిపెడుతుందని ఆరోపించారు. అమృత్ పథకంలో జరిగిన ప్రతీ టెండర్, పనులు దక్కించుకున్న కంపెనీల వివరాలను బహిర్గతం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన ప్రతీ టెండర్‌ను సమీక్షించి, ఈ చీకటి టెండర్లను రద్దు చేయాలని కేంద్రాన్ని కోరారు. వెంటనే టెండర్ల తాలూకా ప్రతీ సమాచారాన్ని ప్రజల ముందు పారదర్శకంగా ఉంచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అర్హతలు లేకున్నా అమృత్ టెండర్లు దక్కించుకున్న కంపెనీలపైనా ఎంక్వయిరీ వేయాలన్నారు కేటీఆర్. ఆరు నెలలుగా ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేసినా, స్పష్టత ఇవ్వలేదని తెలంగాణ ప్రభుత్వ తీరుపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ స్పందించకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కేంద్రానికి కూడా భాగస్వామ్యం ఉందని ప్రజలు నమ్మాల్సి వస్తుందన్నారు.

# రాగల మూడ్రోజులు తెలంగాణకు వర్షాలు

## హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను ఆజరీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మలుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, మన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లిలో వర్షాలు కురుస్తాయని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం పలుచోట్ల ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్ సహా పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి.

# మీ పైనే భారతీయ పోలీసింగ్ ఆధారపడివుంది

హైదరాబాద్:భారతీయ పోలీసింగ్ భవిష్యత్ మీ పైన ఆధారపడి ఉందని యువ ఐపిఎస్‌లతో కేంద్రమంత్రి నిత్యానందరాయ్ అన్నారు. సైబర్ క్రైమ్ పెను సవాల్‌గా మారిందని కేంద్ర మంత్రి అన్నారు. ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా ఉండాలన్నారు. ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా ఉండాలన్నారు. డిజిటల్ యుగంలో టెక్నాలజీతో అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ క్రైమ్‌ను కట్టడి చేయడానికి కృషి చేయాలన్నారు. సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్స్ ద్వారా కేసులను తొందరగా పరిష్కరించాలని తెలిపారు. నేషనల్ పోలీస్ అకాడమీలో 76వ బ్యాచ్ ఐపీఎస్ పాసింగ్ ఔట్ పెరేడ్ కార్యక్రమానికి కేంద్రమంత్రి నిత్యానందరాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐపీఎస్‌ల గౌరవవందనాన్ని కేంద్రమంత్రి స్వీకరించారు. అనంతరం కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ.. శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీ ఐపీఎస్ లకు అభినందనలు తెలియజేశారు. కఠిన శిక్షణ పూర్తి చేసుకుని... దేశ సేవ చేయడానికి వెళ్తున్న ఐపీఎస్‌లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ పోలీసింగ్ భవిష్యత్ మీ పైన ఆధారపడి ఉందని అన్నారు. నేరస్తులను పట్టుకొని వారికి తొందరగా శిక్షలు పడేలా చూడాలన్నారు. కొత్త క్రిమినల్ చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కోవిడ్ టైమ్ లో పోలీసుల సేవ గొప్పది అని కొనియాడారు. భారత పోలీస్ సేవను అత్యున్నత స్థానంలో నిలబెడతారనే నమ్మకముంది అని కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం



**ముంబయి:** కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపోవడం అని ప్రధాని నరేంద్రమోదీ ఘాటుగా విమర్శించారు.తెలంగాణలో రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చి రైతుల నుంచి తప్పించుకొని తిరుగుతోందని మండిపడ్డారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతికరమైన కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజకుటుంబమే అని ప్రధాని తీవ్రంగా మండిపడ్డారు.అర్బన్ నక్సల్స్, తుక్డే తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పుడున్నది గతంలోని కాంగ్రెస్ కాదని, ఆ పార్టీలో దేశభక్తి, స్ఫూర్తి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని అన్నారు. గణపతి ఉత్సవాలను కూడా ఆ పార్టీ వ్యతిరేకిస్తోందని మోదీ పునరుద్ఘాటించారు. నేటి కాంగ్రెస్ గణపతి పూజను కూడా అసహ్యించుకుంటోంది. స్వాతంత్య్ర పోరాట సమయంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ నాయకత్వంలో దేశ ఐక్యతను పెంచడానికి గణపతి ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలు కలిసి పాల్గొంటారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వినాయకుడి విగ్రహాన్ని పోలీసు జీపులో ఎక్కించి, అవమానించిన ఘటన మీ అందరికీ తెలుసు. ప్రజలు పూజించిన దేవుని విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో బంధించారు. ఈ విషయంపై కాంగ్రెస్ మిత్రపక్షాలు కూడా మౌనంగా ఉండడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. కాబట్టి మనమంతా ఏకమై కాంగ్రెస్ చేస్తున్న పాపాలకు తగిన బుద్ధి చెప్పాలని మోదీ అన్నారు. నేటి కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి చచ్చిపోయి, ద్వేషం అనే దెయ్యం ప్రవేశించిందని మోదీ దుయ్యబట్టారు. కర్ణాటక, తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాల్లోకి నెట్టేస్తోందని అన్నారు. విదేశాలకు వెళ్లి దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ భరతమాతను, దేశ సంస్కృతిని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఓటుకు నోటు కేసు...బదిలీ కుదరదు



న్యూఢిల్లీ: సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అలాగే సిఎం రేవంత్‌కు ఊరట దక్కింది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ బదిలీ పిటిషన్‌పై విచారణను అత్యున్నత న్యాయస్థానం ఇవాళ ముగించింది. ఓటుకు నోటు కేసును తెలంగాణా నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారని కోర్ట్ వ్యాఖ్యానించింది. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోచేయలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హోంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. బెయిల్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆయన క్షమాపణలు చెప్పింది విదితమే. ఆ సందర్భంగా ప్రస్తావిస్తూ సుప్రీకోర్ట్ ఇవాళ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉంటుందని సుప్రీంకోర్ట్ పేర్కొంది. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని ఈ సందర్భంగా హితబోధ చేసింది.

# హైడ్రా బుల్‌డోజర్లకు పెరిగిన స్పీడ్

గమనార్హం. ఇదిలావుంటే హుస్సేన్ సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేశారని, జలవిహార్ వ్యర్దాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే అంటూ వస్తున్న ఆరోపణలపై జలవిహార్ డైరెక్టర్ విజయ్ ఆదిత్య రాజు స్పందించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జలవిహార్ పై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా తమకు 12.5 ఎకరాల స్థలానికి కేటాయించిందని.. అందులోనే వాటర్ పార్కును ఏర్పాటు చేశామని వెల్లడించారు. తమకు భూమిని కేటాయించిన తర్వాత కోర్టు కేసుతో ఆలస్యంగా 2007 నుంచి యాక్టివిటీ ప్రారంభించామని తెలిపారు. హెచ్ఎండీఏ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇక్కడ కార్యకాలపాలు జరుగుతుందని జలవిహార్ డైరెక్టర్ పేర్కొన్నారు. మా కంపెనీ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా కొంతమంది వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు.. ఇప్పుడు ఫిర్యాదు చేసిన వాళ్లకు కూడా పూర్తి వివరాలు తెలియకపోయి ఉండవచ్చు..
వారు కూడా వచ్చి ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలన చేసుకోవచ్చు.. హైడ్రా ప్రభుత్వ విభాగం కాబట్టి వారు వచ్చి ఎలాంటి పరిశీలనలు చేసినా మేము పూర్తిగా సహకరిస్తాం.. ఇక్కడ ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను హుస్సేన్ సాగర్‌లో కలపడం లేదు. సీవేజ్ ట్రీట్మెంట్ చేసి వాటర్ బోర్డ్ లైన్ లో కలుపుతున్నాం. చెత్తను కూడా సరైన పద్ధతిలో డిస్పోస్ చేస్తూ వాటన్నింటికీ ఫీజులు చెల్లిస్తున్నాం.. ఇక్కడ జరిగిన నిర్మాణాలు కూడా హెచ్ఎండీఏ అనుమతుల మేరకు మాత్రమే చేపట్టాం. ప్రభుత్వానికి ఎలాంటి బకాయిలు లేవు అన్ని సక్రమంగా చెల్లిస్తున్నాం. మొదటి దశలో ఐదేళ్లు ఆలస్యం అయిన అంశం మాత్రమే పెండింగ్లో ఉంది' అంటూ జలవిహార్ డైరెక్టర్ విజయ్ ఆదిత్య రాజు స్పష్టం చేశారు. మరోవైపు హుస్సేన్ సాగర్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా బుల్డోజర్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన థ్రిల్ సిటీ, జలవిహార్ పై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. జలవిహార్‌ను కూల్చి వేయాలంటూ హైడ్రాకు సీపీఐ జాతీయ నేత, మాజీ ఎంపీ అజీజ్ పాషా ఫిర్యాదు చేశారు. హుస్సేన్‌సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టిన జలవిహార్ పై చర్యలు తీసుకోవాలంటు డిమాండ్‌లు భారీగా వినిపిస్తున్నాయి. జలవిహార్ ఆక్రమణకు సంబంధించిన పూర్తి వివరాలను హైడ్రా కమిషనర్‌కు సీపీఐ నేతలు అందజేశారు.

హుస్సేన్ సాగర్ ఎఫ్‌టఎల్, బఫర్ జోన్ పరిధిలో 12.5 ఎకరాల్లో జలవిహార్ ఏర్పాటు అయ్యింది. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి జలవిహార్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్ కోర్టును ఆశ్రయించింది. 2007 లో జలవిహార్ ప్రారంభమైంది. జలవిహార్‌కు అప్పటి ప్రభుత్వం 30 ఏళ్ళు లీజ్‌కు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. జలవిహార్‌లో వాటర్ పార్క్, ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. సందర్శకుల ద్వారా వచ్చే డబ్బులు, ఫంక్షన్ హాల్స్ ద్వారా కోట్ల రూపాయలను జలవిహార్ అర్జిస్తోంది. జలవిహార్ వ్యర్దాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే వెళతాయి. ఈ క్రమంలో జలవిహార్‌కు సంబంధించి ఫిర్యాదుల వెల్లువెత్తిన నేపథ్యంగా హైడ్రా తదుపరి టార్గెట్‌గా జలవిహారం నిలిచింది.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
3
శనివారం 21 సెప్టెంబర్ 2024



# అంబేద్కర్ వర్సిటీ ఉద్యోగుల నిరసన.

## - జెఎన్ఎఫ్ఏయూకి భూ కేటాయింపు ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్.





**వేగుచుక్క న్యూస్,హైదరాబాద్:**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పది ఎకరాల స్థలాన్ని జవహర్ లాల్ నెహ్రూ అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాని (జె ఎన్ ఎఫ్ ఏ యూ) కి కేటాయించాలన్న ప్రభుత్వ ఆలోచనను విరమించు కోవాలని గురువారం అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడి ముక్త కంఠంతో ఖండించారు. భారత దేశంలోనే మొట్ట మెదటి సార్వత్రిక విశ్వవిద్యాలయం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెడుతూ, ఈ విశ్వవిద్యాలయం ఎంతో మంది సబ్బండ, పేద విద్యార్థులకు దూర విద్య ద్వారా విద్యానభ్యసించుకొనే వెసులుబాటు కల్పిస్తుంది. విద్యార్థుల సంఖ్య ప్రతియేటా పెరుగుతూనే ఉంది. ఇప్పటికే యూనివర్సిటీ లో ఉన్న బిల్డింగ్స్ ఇతర ఇన్ఫ్రాస్ట్రక్చర్ సరిపోకపోవడంతో అటు విద్యార్థులు, ఉద్యోగస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థుల అవసరాల కోసం బిల్డింగ్స్ నిర్మించాల్సిన అవసరం ఉంది. గుట్టలు రాళ్లతో నిండిన క్యాంపస్ లో ఒక్క ఎకరం జాగా కూడా నిర్మాణాలకు అనువుగా లేదు . ఈ తరుణంలో తెలంగాణ ప్రభుత్వం యూనివర్సిటీ స్థలాలను ఇతరులకు కేటాయిస్తే భవిష్యత్తులో తమ యూనివర్సిటీ అభివృద్ధికీ, విస్తరణకు అవకాశం ఉండదని యూనివర్సిటీ ఉద్యోగ జేఏసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం తమ ఆలోచనను విరామించుకోకపోతే తీవ్రమైన ఉద్యమం ప్రారంభిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలంటూ ఇంచార్జ్ రిజిస్ట్రార్ ప్రొ. ఇ. సుధారానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉద్యోగ సంఘాల నాయకులూ ప్రొ. పల్లవి కాబ్దే , ప్రొ. పుష్పా చక్రపాణి , ప్రొ. మాధురి, ప్రొ. చంద్రకళ , డా.పి. వెంకట రమణ , డా. భోజు శ్రీనివాస్ , డా. బానోత్ ధర్మ , డా. వెంకటేశ్వర్లు, డా. ఎల్వీకే రెడ్డి, డా. కృష్ణా రెడ్డి , ఎన్.సి. వేణు గోపాల్, నారాయణ రావు, జి. మహేశ్వర్ గౌడ్ , ఎం.డి. హబీబుద్దీన్, కాంతం ప్రేమ్ కుమార్, డా. యాకేష్ దైద, రజనీ కాంత్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# డాక్టర్ పేరిట కాల్...
# ఫోన్ కొంటానని టోకరా.

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, సెప్టెంబర్ 20:**

డాక్టర్ పేరిట సెల్ ఫోన్ దుఖాణం యజమానికి కాల్ చేసి.. ఫోన్ కొంటానని ఆసుపత్రి వద్దకు తీసుకు రావాలని నమ్మబలకిన ఓఆగంతకుడు.. అతడు రాగానే ఫోన్ తీసుకుని పరారైయ్యాడు. ఈ ఘటనలో శుక్రవారం నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చోటు చేసుకుంది. ఒకటవ టౌన్ పోలీసులకు బాధితుడు పిర్యాదు చేయగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ... ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో డాక్టర్ పేరిట ఓ వ్యక్తి సెల్ ఫోన్ షాప్ కు ఫోన్ చేశాడు. జీజీహెచ్కు ఫోన్, పవర్ బ్యాంక్, ఇయర్ బర్డ్స్ తెస్తే తీసుకుంటానని చెప్పి నమ్మబలిగాడు. దీంతో షాప్ యజమాని ఆస్పత్రికి రూ.90 వేల విలువైన ఫోన్, పవర్ బ్యాంక్, ఇయర్ బర్డ్స్ పంపించాడు. సదరు వ్యక్తి అతనిని సూపరింటెండెంట్ రూమ్ ఎదురుగా కూర్చోబెట్టి సార్ కు ఫోన్ ఇచ్చి, డబ్బులు తీసుకొని వస్తాను అని చెప్పాడు. దీంతో బాధితుడు బయట కూర్చోగా నిందితుడు వాటితో ఆస్పత్రికి వెనుక ఉన్న డోర్ నుండి పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఒకటవ టౌన్ పోలీసులు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకునీ ఆస్పత్రిలో గల సీసీ కెమెరా ఫుటేజ్ ను పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# ఇందల్వాయి పీహెచ్ సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.

## - విధులకు గైర్హాజర్ అయిన వైద్యులు, సిబ్బందికి మెమోలు.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 20**

ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం తనిఖీ చేశారు. వివిధ విభాగాలను సందర్శించి పనితీరును పరిశీలించారు. ల్యాబ్ లో రక్త పరీక్షలు నిర్వహిస్తున్న విధానాన్ని గమనించి, టెక్నీషియన్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓపి, ఇన్ పేషంట్ వార్డులను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసిన కలెక్టర్, పలు లోపాలను గుర్తించి అసహనం వ్యక్తం చేశారు. ముందస్తు అనుమతి, సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజర్ అయిన సిబ్బందికి



మెమోలు జారీ చేయాలని తన వెంట ఉన్న డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీని ఆదేశించారు. ఔషధాలను శీతలీకరణలో ఉంచేందుకు ఉపయోగించే ఫ్రిడ్జ్ లను వినియోగించకుండా వృధాగా మూలన పడేయడాన్ని గమనించిన కలెక్టర్ పీ.హెచ్.సీ అధికారులను నిలదీశారు. ఒకవేళ ఫ్రిడ్జ్ లు చెడిపోతే తక్షణమే వాటికి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని, జిల్లాలోని అన్ని పీ.హెచ్.సీలలో ఫ్రిడ్జ్ లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. పీ.హెచ్.సీల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖ అధికారులు ఉన్నారు.

# విద్యార్థులతో కలిసి నిద్రించిన కలెక్టర్.



**వేగుచుక్క న్యూస్:** ఎల్లారెడ్డి పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల వసతి గృహంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం విద్యార్థులతో కలిసి నిద్రించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి.

## - జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగంధుల మురళీ.

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, సెప్టెంబర్ 20:**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగంధుల మురళీ డిమాండ్ చేశారు.
జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు శుక్రవారం నిజామాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఆంకిత్ కు ఆ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మురళీ మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి జిల్లాలో ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి వాగ్దానం చేసి, నేటికీ అమలు చేయలేకపోతున్నారని అన్నారు. ప్రస్తుతం రానున్న మున్సిపల్, గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానిక ఎన్నికలకు సవరణ చేసి 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా బీసీ విద్యార్థులకు ఇప్పటివరకు ఫీజు రియంబర్స్మెంట్ 4500 కోట్లు బకాయి ఉందని, దానిని వెంటనే ఫీజు రీయంబర్స్మెంట్ చేసి బీసీ విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి అమంద్ ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకుడు కుర్లేం శివ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయండి.

## - నగరంలో పిడిఎస్ యూ భారీ విద్యార్థి ప్రదర్శన.

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, సెప్టెంబర్ 20:**




ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 వసంతాల స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయాలని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి ధర్నా చౌక్ వరకు శుక్రవారం విద్యార్థి ప్రదర్శన, భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.నరేందర్, డాక్టర్ కర్కగణేష్ లు మాట్లాడుతూ, కామ్రేడ్ జార్జిరెడ్డి, జేసీఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, రంగవల్లి, చేరాలు లాంటి విద్యార్థి అమరవీరుల త్యాగాల పునాదులపై పిడిఎస్ యూ ఉద్యమం నిర్మాణమైందన్నారు. 1974 అక్టోబర్ 12, 13 తేదీల్లో హైదరాబాదులో మొదటి మహాసభలు జరుపుకున్న పిడిఎస్ యూ, ప్రస్తుతం స్వర్ణోత్సవాలు జరుపుకుంటుందన్నారు. విద్యార్థుల హక్కుల కోసం, కామన్ స్కూల్ విధానం కోసం 50 ఏళ్లుగా రాజీ లేని పోరు చేస్తున్నదన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం పోరాడుతూనే, సమాజంలోని దోపిడి పీడనలకు వ్యతిరేకంగా ఉద్యమించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నదన్నారు. 50 సంవత్సరాల విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించుకుని, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొనడానికి ఈనెల 30న ఉస్మానియా యూనివర్సిటీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఠాగూర్ ఆడిటోరియంలో స్వర్ణోత్సవ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభలను విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ప్రగతిశీల శక్తులు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్, నాయకులు మహిపాల్, నసీర్, మమత, మంగ, శివకుమార్, సృజన్, నాగేష్, రాజేష్, బబిత్, ప్రవీణ్, జంపన్న, రాజేశ్వర్, ప్రవళిక, స్వేచ్ఛ, సంగీత, ప్రవీణ్, సురేష్, మహేందర్తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లోనే లైంగిక వేదింపులు.

## - ఐదుగురి పోలీసుల సస్పెండ్.




**వేగుచుక్క న్యూస్:**భువనేశ్వర్: అర్ధరాత్రి రోడ్డుపై వెంబడించిన ఆగంతకులపై కేసు పెట్టడానికి వెళ్లిన ఆర్మీ ఉద్యోగి, అతనికి కాబోయే భార్య పోలీస్ స్టేషన్లోనే వేధింపులు ఎదుర్కొన్నారు. భువనేశ్వర్లోని భరత్పూర్ స్టేషన్ పోలీసు అధికారులు తన బట్టలు చింపి, కాళ్లు, చేతులు కట్టేసి లైంగికంగా,శారీరకంగా వేధించారని బాధితురాలు ఆరోపించింది. ఈ నెల 15న జరిగిన ఈ ఘటనలో తాజాగా ఉన్నతాధికారులు ఐదుగురిని సస్పెండ్ చేశారు.

# రైల్వేమంత్రికి ఎంపీ అర్వింద్ పలు అంశాలపై వినతి.

**వేగుచుక్క న్యూస్:**



రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నూ నిజమాబాద్ ఎంపీ అర్వింద్ దిల్లీలోని కేంద్రమంత్రి కార్యాలయంలో శుక్రవారం కలిశారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రైల్వేకి సంబంధించి, పెండింగ్లో ఉన్న పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్వోబీల నిర్మాణం పనులను వేగవంతం చేసేలా అధికారులకు సూచనలను ఇవ్వాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు.

# ఘనంగా ఫారెస్ట్ "స్పోర్ట్స్ మీట్" ప్రారంభం.

## - పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్.

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, సెప్టెంబర్ 20:**





ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో రాజారామ్ స్టేడియంలో నిర్వహించిన బాసర జోనల్ లెవెల్ ఫారెస్ట్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ 2024 నూ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ శుక్రవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వివిధ జిల్లాల నుండి విచ్చేసిన ఫారెస్ట్ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన, పతక ఆవిష్కరణ చేసి, కాగడ ప్రజ్వాలానతో స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.
ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, నిత్యం పర్యావరణ పరిరక్షణకై అడవులను కాపాడుతు వన్యమృగాలతో స్నేహం చేస్తూ, అడవి జీవారసులను కాపాడుతున్న అటవీశాఖ అధికారులను అభినందించారు.
విధినిర్వహణలో నిత్యం ఎన్నో సమస్యలతో సతమతం అవుతున్న వారికీ క్రీడలు మానసిక ఉల్లాసన్ని ఇస్తాయి అన్నారు. క్రీడాల వల్ల శారీరక, మానసిక దృఢత్వాన్ని పొందోచ్చని



అన్నారు. ఇందూర్ జిల్లా అంటేనే క్రీడాలకు పెట్టింది పేరని జిల్లాలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రానించిన నిఖత్ జరినా, ఎండల సౌదర్య లాంటి క్రీడాకారులు ఉన్నారని గుర్తు చేశారు. జిల్లాలో స్పోర్ట్స్ ట్రాక్స్ నిర్మాణం, ఇండోర్ స్టేడియంల నిర్మాణం, మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఇవే అంశాలపై అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని ఇంచార్జ్ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడం జరిగింద న్నారు. తన హయంలో తప్పకుండ పాత కలెక్టర్ గ్రౌండ్ లో ట్రాక్, ఇండోర్ స్పోర్ట్స్ నిర్మాణం, రాజారామ్ గ్రౌండ్ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్రీడాల్లో గెలుపు ఓటములు సహజం అని, గెలిచిన వారు ఉన్నత శిఖరాలకు వెళ్లేలా ప్రయత్నించాలని, ఓడిన వారు క్రుంగిపోకుండా గెలుపు దిశగా ప్రయత్నం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలోబాసర సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సి. శరవణన్, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ బోగా నికిత, ఆదిలాబాద్ అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, అధికారులు రవి ప్రసాద్, ఎస్.ఎ. నాగిని బాను, రవీందర్ , కె. సుధాకర్ రావు, భవానీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘన్‌పూర్‌కు ఉప ఎన్నిక తప్పదు

**హైదరాబాద్:**త్వరలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం పైన మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పార్టీ మారిన ప్రస్తుత ఎంఎల్ఏ కడియం శ్రీహరిపైన అనర్హతవేటు ఖాయమని పేర్కొన్నారు. త్వరలోనే స్టేషన్ ఘనపూర్కు ఉప ఎన్నికలు రానున్న నేపథ్యంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యతో శుక్రవారం కెటిఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రానున్న ఉప ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహంపైన తాటికొండ రాజయ్య పలు సలహాలు, సూచనలు కెటిఆర్తో పంచుకున్నారు. పార్టీని మోసం చేసి, ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కి రాజకీయ స్వార్థంతో పార్టీ మారిన కడియం శ్రీహరిని స్టేషన్ ఘన్పూర్లో ఓడించేందుకు ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా రాజయ్య తెలిపారు. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులన్నీ కడియం శ్రీహరికి బుద్ధి చెబుతాయన్నారు. ఇప్పటికే తాటికొండ రాజయ్య గారిని స్టేషన్ఘన్పూర్ ఎన్నికల అభ్యర్థిగా పార్టీ అధ్యక్షులు కెసిఆర్ ప్రకటించిన నేపథ్యంలో ఆయన నాయకత్వంలో మరోసారి స్టేషన్ ఘన్పూర్లో గులాబీ జెండాను ఎగురవేస్తామని కెటిఆర్ అన్నారు.







# హరిహరవీరమల్లు కోసం పవన్ అడుగులు రెగ్యులర్ షూటింగ్లోఓ పాల్గొనేందుకు ఓకే

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'హరి హర వీరమల్లు'. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తొలి భాగానికి సంబంధించి చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. ఏడాదిగా పవన్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో ఈ సినిమా మిగిలిన చిత్రీకరణ వాయిదా పడుతూ వస్తోంది. పవన్ పాత్రకు సంబంధించి 20 రోజుల షూట్ మాత్రమే మిగిలిఉంది. దీంతో తన సన్నివేశాలను పూర్తి చేసేందుకు పవన్‌కల్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రిగా తీరిక లేకుండా ఉన్న ఆయన సినిమా షూటింగ్‌కు తాజాగా సమయాన్ని కేటాయించారు. ఈనెల 23న విజయవాడలో 'హరిహర వీరమల్లు' కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఇందులో పవన్ సహా కీలక నటీనటులు పాల్గొంటారు. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ నిక్ పాల్ ఆధ్వర్యంలో భారీ యాక్షన్ సన్నివేశాలు షూట్ చేయనున్నారు.




# కమలహాసన్ థగ్‌లైఫ్...షూటింగ్ పార్ట్ పూర్తి


ఉలగనాయగన్ కమల్‌హాసన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం 'థగ్ లైఫ్'. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం డైరెక్షన్‌లో వస్తోన్న థగ్ లైఫ్‌లో ఐశ్వర్యలక్ష్మి, త్రిష, ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కోలీవుడ్ స్టార్ యాక్టర్ శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నేటితో థగ్ లైఫ్ షూటింగ్ పూర్తయింది. అంతేకాదు ఈ మూవీ డిజిటల్ రైట్స్ రూ.149.7 కోట్లకు అమ్ముడుపోయాయి. ఈ మొత్తం కోలీవుడ్ సినీ చరిత్రలోనే అత్యధికం కావడం విశేషం. థగ్ లైఫ్ చిత్రాన్ని 2025 వేసవి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కమల్ హాసన్ క్రేజ్ ఎలా రేంజ్‌లో ఉందో తాజా వార్త మరోసారి చెప్పకనే చెబుతోంది. కొత్త ఆరంభ సమయం.. కొత్త థగ్ కు స్వాగతం పలికే సమయం.. అంటూ మేకర్స్ షేర్ చేసిన శింబు వీడియో ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. మణిరత్నం టీం ఇప్పటికే థగ్ లైఫ్ టీంతో డిజైన్ చేసిన వీడియో సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ మూవీకి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని కమల్ హాసన్-ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్ హాసన్-ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



# అందాల బుట్టబొమ్మ గ్లామర్ హొయలు

తెలుగు ప్రేక్షకులకు ఒక లైలా కోసం, ముకుంద సినిమాలతో పరిచయం అయిన ముద్దుగుమ్మ పూజా హెగ్డే. మొదటి రెండు సినిమాలూ బాక్సాఫీస్ వద్ద హిట్ కొట్టలేదు. పైగా ఆ రెండు సినిమాల్లోనూ పూజా హెగ్డే నటనకు, అందానికి, గ్లామర్ కి పెద్దగా మార్కులు పడలేదు. దాంతో ఆ రెండు సినిమాలు టాలీవుడ్ లో ఆమెకు గుర్తింపును తెచ్చి పెట్టలేదు. ఆ రెండు సినిమాల తర్వాత దాదాపు రెండేళ్లు బాలీవుడ్ కి వెళ్లి పోయిన పూజా హెగ్డే రీ ఎంట్రీ లో అల్లు అర్జున్ కి జోడీగా 'డీజే' సినిమాలో నటించింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అంతే కాకుండా ఒక్కసారిగా పూజా అందానికి అభిమానులు పెరిగి పోయారు.డీజే సినిమాలో పూజా హెగ్డే చేసిన స్కిన్ షో ఒక్కసారిగా ఆమెను వార్తల్లో నిలపడం జరిగింది. అందాల ముద్దుగుమ్మ అంటూ అభిమానులు పిలుచుకుంటూ బుట్టబొమ్మ అంటూ అందరితో అనిపించుకున్న పూజా హెగ్డే ఈ మధ్య కాలంలో సినిమాల పరంగా కాస్త స్లో అయింది. తిరిగి ఇండస్ట్రీలో బిజీ అవ్వడం కోసం ఈ అమ్మడు ప్రయత్నాలు చేస్తోంది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకే ఈమె సోషల్ మీడియాలో ఏ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవ్వడం కామన్ గా జరుగుతూ ఉంటుంది.తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ అందాల ఫోటో షూట్స్ ఆకట్టుకుంటున్నాయి. అందమైన పూజా హెగ్డే అందంను మరింత పెంచే విధంగా ఈ ఔట్ ఫిట్ ఉందనే కామెంట్స్ కొందరు చేస్తూ ఉంటే, ఇంతటి అందగత్తెకు ఎందుకు ఆఫర్లు తగ్గాయి, సినిమాల్లో ఎందుకు ఇంత త్వరగా ఫేడ్ ఔట్ అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత అందంగా ఉన్న పూజా హెగ్డే మళ్లీ ఇండస్ట్రీలో రీ ఎంట్రీ ఇచ్చి బిజీ అవ్వాలని కోరుకుంటున్నట్లుగా ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తెలుగు తో పాటు ఇతర భాషల్లోనూ ప్రస్తుతం పూజా హెగ్డే చేస్తున్న సినిమాలు ఏమీ లేవు.ఒకటి రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయనే వార్తలు ఆ మధ్య వచ్చాయి. వచ్చే ఏడాదిలో ఒక హిందీ సినిమా, ఒక తమిళ సినిమాతో ఈమె ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అవి ఎంత వరకు వర్కౌట్ అవుతాయి అనేది క్లారిటీ లేదు. ముందు ముందు సినిమాల్లో పూజా హెగ్డే అందంతో పాటు అభినయంతో అలరించేందుకు గాను ప్రయత్నాలు చేస్తోంది. ఇతర హీరోయిన్స్ మాదిరిగా పూజా హెగ్డే సైతం లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేసేందుకు ఆసక్తిని కనబర్చుతోంది. మరి ఆ ఆఫర్లు అయినా ఈ అమ్మడికి దక్కేనా అనేది చూడాలి.

# ఓటిటిలోకి వచ్చేసిన మారుతీనగర్ సుబ్రమణ్యం




రావు రమేశ్ ప్రధాన పాత్రలో రూపొందిన 'మారుతీనగర్ సుబ్రమణ్యం' సినిమా నెల రోజుల్లోపే డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఇంద్రజ , అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్, అన్నపూర్ణమ్మ, ప్రవీణ్, అజయ్ ఇతర పాత్రల్లో నటించగా లక్షణ్ కార్య దర్శకత్వం వహించాడు. ప్రముఖ క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ భార్య తబిత ఈ చిత్రానికి సమర్పకురాలిగా వ్యవహరించింది. ఆగస్టు 23న థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ అద్భుతమైన టాక్‌తో మంచి విజయం సాధించింది. కథ విషయానికి వస్తే.. మారుతీనగర్‌లో నివసించే ఓ నిరుద్యోగి సుబ్రమణ్యం (రావు రమేష్). చాలా ప్రభుత్వాలకు ప్రయత్నించినా ఏది రాదు. చివరకు టీచర్ జాబ్ వచ్చినప్పటికీ అది కాస్త కోర్టులో ఉండడంతో 25 సంవత్సరాలు ఏ పనీ లేకుండా భార్య కళారాణి (ఇంద్రజ) జీతం మీద ఆధార పడుతుంటాడు. అలాంటిది సడన్‌గా ఓ రోజు అనుకోకుండా సుబ్రమణ్యం అకౌంట్‌లో రూ.10 లక్షల డబ్బు జమ కావడంతో ఎగిరి గంతేస్తారు. తొందరలో తమ జల్సాల కోసం తండ్రీ కొడుకులిద్దరు ఆ డబ్బును ఖర్చు చేస్తారు. ఈ క్రమంలో అసలు విషయం తెలిసి ఏం చేశారు, ఇంతకీ ఆ డబ్బు ఎవరిది? వారి అకౌంట్‌లో ఎందుకు పడింది, అర్జున్, కాంచనల ప్రేమ విజయవంతం అయిందా ? సుబ్రమణ్యం ప్రభుత్వ ఉద్యోగం పరిస్థితి ఏమైందన్నదే కథ.

# నటనకు ప్రాణం పోసిన అక్కినేని









అనుకున్నది సాధించాలనే ఆశ అందరిలోనూ ఉంటుంది. కానీ ఆశను ఆశయంగా మార్చుకుని, దాన్ని సఫలీకృతం చేసుకోవడానికి అహర్నిశలూ శ్రమించే వారు అరుదుగా కనిపిస్తుంటారు. అదేకోవలోకి వస్తారు అక్కినేని. అతి చిన్న వయసులోనే సినీ రంగంలో అడుగుపెట్టిన ఆయన నటుడిగా ఉన్నత స్థాయికి ఎదిగారు. ఎన్నో విలక్షణమైన పాత్రలకు ప్రాణం పోశారు. నటనపై ప్రాణం నిలిపేవారు. అందుకే ఆయన నటించిన పాత్రలు అజరామరం. ఆయన 100వ జయంతి ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకాల విశేషాలు ఎన్నో...కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా వెంకటరాఘవపురంలో అనే మారుమూల పల్లెలో వెంకటరత్నం, పున్నమ్మ దంపతులకు తొమ్మిదో సంతానంగా జన్మించారు అక్కినేని. ఆడపిల్లలు లేని పున్నమ్మ నాగేశ్వరరావుని ఆడపిల్లగా అలంకరించి 'నా కూతురు' అంటూ ఆ ముద్దు తీర్చుకునేవారు. ఓ సారి స్కూల్ వార్షికోత్సవంలో 'హరిశ్చంద్ర' నాటకం వేస్తున్నారు. అందులో చంద్రమతి పాత్ర వేసే కుర్రాడు హఠాత్తుగా హాండ్ ఇవ్వడంతో ఆ పాత్ర ఎవరితో వేయించాలా అని ఆలోచిస్తున్న వారికి అక్కినేని గురించి తెలిసింది. ఆయన సరేననడంతో అతి చిన్నవయసులోనే చంద్రమతి పాత్రతో తొలిసారిగా రంగస్థల ప్రవేశం చేసే అవకాశం ఆయనకి లభించింది. ఆ వేషంతో అందరి ప్రశంసలు అందుకున్నారు. ఆ ప్రశంసలు అక్కినేని అన్నయ్య రామబ్రహ్మంలో కొత్త ఆలోచనలు రేకెత్తించాయి. చదివించడం కన్నా నాటకాల్లో చేరిస్తే రాణిస్తాడన్న అంచనాకు వచ్చి ఆ విషయం తల్లితో చెప్పారు రామబ్రహ్మం. ఆమెకి కూడా అదే మేలనిపించింది. ఐదేళ్ల వయసులో తండ్రి పోవడం, అన్నదమ్ములు వేరుపడటం వంటి పరిణామాల నేపథ్యంలో అక్కినేనికి అండగా నిలిచారు రామబ్రహ్మం. చదువుకోవాలంటే డబ్బు కావాలి. ఆ డబ్బు లేకపోవడంతో నాటకాల్లోకి వెళ్లక తప్పలేదు అక్కినేనికి. అందుకే చదువుకోవాలన్న అభిలాషని అణుచుకుని అభినయ కళకు తనని తాను పూర్తిగా అర్పించుకున్నాడు బాల అక్కినేని. అయితే ఒక విద్యార్థి చదువు విషయంలో ఎంతటి శ్రద్ధాసక్తులు కనబరుస్తాడో, అక్కినేని అభినయ అభ్యాసంలో కూడా అంతే శ్రద్ధ, క్రమశిక్షణ కనబరిచే వారు. అన్న రామబ్రహ్మం కేవలం నాటకాల్లోనే కాకుండా సినిమా ఛాన్సుల కోసం కూడా ప్రయత్నం చేయడంతో 1941లో పి.పుల్లయ్య దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'ధర్మపత్ని' చిత్రంలో బాలనటునిగా నటించారు అక్కినేని. కుర్రాడు హుషారుగా, చలకీగా కనిపించడంతో ఆ సినిమాలో ఆయన మీద రెండు క్లోజప్ షాట్స్ కూడా తీశారు పుల్లయ్య. ఆ సినిమా విడుదలైన తరువాత మళ్లీ నాటకాలకే అంకితమయ్యారు అక్కినేని. 'హరిశ్చంద్ర'లో చంద్రమతిగా, మాతంగ కన్యగా, 'విప్రనారాయణ'లో దేవదేవిగా, 'జరాసంధ'లో సత్యభామగా, 'తులసీ జలంధర'లో తులసిగా నటించిన అక్కినేని పేరు నానాటికీ సమాజంలో మారుమోగేది. ఆడా.. ఆడు మామూలు తాగుబోతు కాదురోయ్. దేవదాసే'... 'ఏంట్రా.. దసరా బుల్లోడులా టిప్ టాప్‌గా తయారయ్యావ్. ఎక్కడి కెళ్తున్నావేంటీ?'... ఈ తరహా మాటలు ఎన్నో ఏళ్ల నుంచి తరచూ మన ఇళ్లల్లో వింటూనే ఉంటాం. ఆ మాటల్లోని 'దేవదాసు', 'దసరా బుల్లోడు' ఎవరు? ఇంకెవరు మన అక్కినేని నాగేశ్వరరావు! తను సినిమాల్లో పోషించిన పాత్రలకు ఆయన సమకూర్చిపెట్టిన శాశ్వతత్వం అది!! పిరికితనంతో పార్వతిని పొందలేక భగ్న ప్రేమికుడిగా మారి, తాగుడికి బానిసై, తీవ్ర అనారోగ్యంతో చనిపోయే దేవదాసుగా అక్కినేని ప్రదర్శించిన అభినయం అనితర సాధ్యం. చిత్రమేమంటే 'దేవదాసు' పాత్ర అక్కినేనికి ఎంతటి ఘనకీర్తి తెచ్చిందో, ఆ పాత్ర అంతగా ఒక చెడు వ్యసనానికి ప్రతీకగా నిలిచిపోయింది. ఎవరైనా తాగుతున్నారని తెలిస్తే 'ఏరా దేవదాసు అవుదామనుకుంటున్నావా?' అనీ, ఎవరైనా వీర తాగుబోతు కనిపిస్తే 'ఏంట్రా, మరీ దేవదాసులా ఈ పని?' అనీ అనడం సర్వ సాధారణమై పోయింది. అక్కినేని ఆ పాత్ర పోషించి ఆరు దశాబ్దాలు గడిచినా, ఇప్పటికీ 'దేవదాసు' ఉపమానం నిలిచే ఉండటం ఆ పాత్ర గొప్పదనం! ఆ పాత్రను పోషించిన అక్కినేని గొప్పదనం!! చదువు పక్కకు వెళ్లినా నాటకరంగంతో మొదలు పెట్టి సినీరంగంలో తనదైన ముద్ర వేశారు.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS

శనివారం 21 సెప్టెంబర్ 2024

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు "సత్యశోధక్" విద్యార్థి ఎంపిక.



**వేగుచుక్క న్యూస్, సిరికొండ, సెప్టెంబర్ 20:**

తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుండి 23 వరకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ (అండర్ 17) సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థి యస్. సిద్ధార్థ ఎంపిక అయ్యారు. ఈనెల 9న ఆర్మూర్ లో జరిగిన జిల్లాస్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రాస్థాయికి ఎంపికైన యస్. సిద్దార్థను శుక్రవారం పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పైన ఆసక్తిని పెంచుకోవాలని, నిరంతర అబ్యాసం వలన నైపుణ్యాలు మెరుగుపడతాయాన్నారు. క్రీడా స్పూర్తిని ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు అనిల్ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగన్న బావి"ని పర్యటక కేంద్రంగా అభివృద్ధి.

- **ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**
- **నాగన్న బావి పునరుద్ధరణ పనులు ప్రారంభం.**

**వేగుచుక్క న్యూస్, ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 20:**

లింగంపేట్ మండలంలోని నాగన్న బావిని, తాండూర్ లోని శివాలయాన్ని పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. ఇన్ఫోసిస్ సంస్థ, రైన్ వాటర్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నాగన్న బావి పునరుద్ధరణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ ప్రారంభించారు.

నాగన్న బావి ప్రాముఖ్యతను ప్రొజెక్టర్ ద్వారా చూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ,

నాగన్న బావి పునః ప్రారంభం చేసిన రోజు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఇన్ఫోసిస్ సమస్త


నాగన్న బావి అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, లింగంపేట మండల కేంద్రాన్ని తాను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రాచీన కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ, సబ్ కలెక్టర్ కిరణ్, ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, ప్రతినిధులు కల్పన రమేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

















# జిజిహెచ్ లో ప్లేట్‌లెట్స్ (ఎస్‌డిపి) యంత్రం ఆవిష్కరణ.





**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, సెప్టెంబర్ 20:**

ప్రభుత్వ జనరల్ జిల్లా ఆస్పత్రిలో సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ (ఎస్‌డిపి) యంత్రంనూ సూపరింటెండెంట్ డా. ప్రతిమ రాజ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ, సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ (ఎస్‌డిపి) పద్ధతిని ఉపయోగించి రోగి అవసరాన్ని బట్టి ఒకే దాత నుండి ప్లేట్‌లెట్లను సేకరించడం సులభంగా సాధ్యమవుతుందని తెలిపారు. ఈ యంత్రం ఖరీదు సుమారు 40 లక్షల వరకు ఉంటుందని, ఒక సారి చేయడానికి ఉపయోగించే పరికరాలు సుమారు 15 వేల వరకు అవుతుందని తెలిపారు.

ఈ ప్రక్రియలో ప్లేట్‌లెట్స్ ఒక గంటలో రక్తం నుండి విడుదలవుతాయని వివరించారు. విశేషమేమిటంటే దాత 72 గంటల తర్వాత మళ్లీ ప్లేట్‌లెట్లను దానం చేయవచ్చని, ఈ పద్ధతిని ఉపయోగించే రోగిలో ప్లేట్‌లెట్ల సంఖ్య 50,000 నుండి 60,000 వరకు పెరుగుతుందన్నారు. ఆర్ డిపి టెక్నిక్‌లో, గ్రహీతకు బ్లడ్ బ్యాంక్ నుండి అతని/ఆమె మ్యాచింగ్ గ్రూప్ యొక్క ప్లేట్‌లెట్స్ ఇవ్వబడతాయని, కాని ఎస్ డిపి ద్వారా ఏదైనా బ్లడ్ గ్రూపు దాత నుండి రక్తం దానం చేయబడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ ఇమ్రాన్ అలీ, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జి చందు, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలపై అవగాహన ఉండాలి.

## - నిజమాబాద్ పోలీసు కమిషనర్ కల్మేశ్వర్.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 20:**



కొత్తగా అమల్లోకి వచ్చిన నూతన న్యాయ చట్టాలపై ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలని నిజమాబాద్ పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ అన్నారు. మీడియా ప్రతినిధులకు నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమం గురువారం నగరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ కల్మేశ్వర్ మాట్లాడుతూ, భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష, భారతీయ సాక్ష్య అధినియం తదితర చట్టాల గురించి పూర్తిగా తెలుసుకోవాలన్నారు. నిరంతరం వార్తలు రాసే మీడియా ప్రతినిధులకు ఈ చట్టాలపై అవగాహన ఉంటే ప్రజలకు ఉపయోగ పడుతుందన్నారు. ప్రజలు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకోవద్దని, సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలని సూచించారు. వీడీసీల పేరిట చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కోటేశ్వర్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ శంకర్ నాయక్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఆర్బీ ఏసీపీ శ్రీనివాస్ రావు, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పని ప్రదేశాల్లో స్వేచ్ఛ ఉండాలి



**అన్యాయమనిపిస్తే నిర్భయంగా ఫిర్యాదు చేయాలి**

**మహిళా సదస్సులో మంత్రి సీతక్క**

**హైదరాబాద్:** తమకు జరిగిన లేదా జరుగుతున్న అన్యాయాలపై మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని మంత్రి సీతక్క అన్నారు. ఇలాంటివి దాచుకోవడం వల్ల మరిన్ని ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. పని ప్రదేశంలో మహిళలపై వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి సీతక్క తెలిపారు. సీఐఐ ఇండియన్ వుమెన్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో నాయకత్వం అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉన్నత స్థానాల్లో ఉన్న స్త్రీలు తోటి వారికి తగిన ప్రోత్సాహం అందించాలన్నారు. గ్రామీణ యువతకు తగిన ప్రోత్సాహం అందించినప్పుడే అభివృద్ధి సాధ్యమతుందని చెప్పారు. ప్రతి మహిళ తల్లి, సోదరి స్థానంలో ఉండి ఆలోచించి యువతకు తగిన తోడ్పాటు ఇవ్వాలని కోరారు. ఉద్యోగ, ఉపాధి పనులకు వెళ్లే స్త్రీల రక్షణ కోసం ఇటీవల టీ సేఫ్ యాప్‌ను పోలీసు శాఖ తీసుకొచ్చిందని సీతక్క చెప్పారు.

# సిఎం సహాయనిధికి పలువురు విరాళాలు అందచేత



సిఎం సహాయనిధికి పలువురు విరాళాలు అందచేత

హైదరాబాద్:వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. ఇబ్రహీంపట్నంనకు చెందిన శ్రీ ఇందు గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ వెంకట్ రావు 10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందజేసారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి ఇరవై ఐదు లక్షల చెక్కును భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసారు. అలాగే వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిఆర్టి జ్యువెలర్స్ అధినేత జితేందర్ అందజేసారు.